

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 జూన్ 2024



# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్




* విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సందడి
* రెండు ఫైళ్ల మీద సంతకాలు చేసిన శ్రీ పవన్ కళ్యాణ్
* శ్రీ పవన్ కళ్యాణ్ కి మంత్రులు, నాయకులు, అధికారుల శుభాకాంక్షలు

శతఘ్ని న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ, గ్రామీణ రక్షిత మంచినీటి పథకం, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు బుధవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పార్టీ కార్యాలయం నుంచి నేరుగా క్యాంపు కార్యాలయానికి చేరుకోగా అక్కడ వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, అధికారులు, పార్టీ నాయకులు ఆయన వెంటరాగా కార్యాలయంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి పండితుల ఆశీర్వచనం తీసుకున్న అనంతరం ఉదయం 10.30 నిమిషాలకు బాధ్యతలు స్వీకరిస్తూ సంతకం చేశారు. అనంతరం ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసే ఫైల్ మీద తొలి సంతకం చేశారు. రెండో సంతకం– గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణం కోసం చేశారు. పి.ఆర్. అండ్ ఆర్.డి. ముఖ్య కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కన్నబాబు, అటవీ శాఖ పీసీసీఎఫ్ శ్రీ చిరంజీవి చౌదరి, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీ పవన్ కళ్యాణ్ గారి సోదరులు శ్రీ నాగబాబు గారు ఆయన వెంట ఉన్నారు.

★ శుభాకాంక్షల వెల్లువ

బాధ్యతలు తీసుకున్న అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పౌరసరఫరాల శాఖామాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి శుభాకాంక్షలు అందచేశారు. పార్టీ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీ కొణతాల రామకృష్ణ, శ్రీమతి లోకం మాధవి, శ్రీ పంచకర్ల రమేష్ బాబు, శ్రీ సుందరపు విజయ్ కుమార్, శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్, శ్రీ ఆరణి శ్రీనివాసులు, శ్రీ మండలి బుద్ధప్రసాద్, శ్రీ అరవ శ్రీధర్, పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, మాజీ మంత్రి, జనసేన నాయకులు శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు, పార్టీ జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల ఇంఛార్జులు, రాష్ట్ర నాయకులు, వివిధ సంఘాల నాయకులు, శాఖల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు అందచేశారు.

* ఉన్నతాధికారులతో శ్రీ పవన్ కళ్యాణ్ సమీక్ష

ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు క్యాంపు కార్యాలయంలో శాఖాపరమైన విధుల్లో నిమగ్నమయ్యారు. తొలుత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సమీక్షలు నిర్వహించారు.





# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమగ్రంగా చేపట్టిన శాఖాపరమైన సమీక్షలు



* పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల ఉన్నతాధికారులతో భేటీ

శతఘ్ని న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలు నిర్వర్తిస్తారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు శాఖాపరమైన సమీక్షలు ప్రారంభించారు. తొలి రోజే శాఖలపై లోతుగా సమీక్ష చేపట్టారు. సుమారు ఆరు గంటలపాటు సంబంధిత శాఖలపై సమీక్షలు నిర్వహించారు. ప్రతి అంశాన్నీ కూలంకషంగా తెలుసుకున్నారు.

* ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

తొలుత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించిన పథకాలు, వాటి పురోగతి, శాఖాపరమైన కార్యకలాపాలను ఉన్నతాధికారులు వివరించారు. సుమారు మూడు గంటలపాటు సాగిన ఈ సమీక్షలో శాఖలకు సంబంధించిన ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ శాఖల ద్వారా గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన వన సంబంధిత పనులకు నిధులను పెంపుదల చేయడం కూడా అటు రైతులు, ఇటు ఉపాధి హామీ కూలీలకు భరోసా కల్పించడంలో భాగమే అని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. గురువారం ఈ శాఖలకు సంబంధించిన సోషల్ ఆడిట్, ఇంజినీరింగ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాల అధికారులతో సమీక్షిస్తారు.

* పచ్చదనం పెంపు... అటవీ సంరక్షణపై ప్రత్యేక దృష్టి

సాయంత్రం అటవీ శాఖపై సమీక్ష చేపట్టారు. ఈ శాఖ కార్యకలాపాలను, అటవీ పరిరక్షణ అంశాలు, కాలుష్య నియంత్రణ, పర్యావరణ సంబంధిత విషయాలపై ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించారు. సామాజిక వనాలు, నగర వనాలు పెంపు, జీవ వైవిధ్య మండలి కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. మడ అడవుల పరిరక్షణ, వాటిని పెంచడంపై చర్చించారు. పచ్చదనం పెంచడం, అటవీ సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 జూన్ 2024







## సొంత నిధులతో పూడిక తీతలు తీయించిన ఎమ్మెల్యే పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, కరప మండలంలోని ఇరిగేషన్, డ్రైనేజీ కాలువలోని గుర్రపుడెక్క, పూడికతీతలను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తన సొంత ఖర్చులతో పనులు ప్రారంభించారు. రైతులు తొలకరి పంట పండించుకునేందుకు నారుమడులు చేసుకునేందుకు సాగునీరు సక్రమంగా పొలాలకు అందేందుకు కాలవల్లోని గుర్రపుడెక్క, పూడిక తీతలు నిర్వహించకుండా రైతాంగాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా గత ప్రభుత్వం పరిపాలన సాగించారు. ఈ శాఖల నిధులు ఇతర అవసరాలకు మళ్లించడంతో నిధులు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం పెనుగుదురు, కరప, గొర్రెపూడి, పాతర్ల గడ్డ గ్రామ రైతులు, జనసైనికులు కూటమి అభ్యర్థి జనసేన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయకపోయినా రైతుల యొక్క ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే స్పందించి అధికారులు పనులు ప్రారంభించాలని ఆదేశించిన ఈ శాఖలో నిధులు ఏమీ లేవని తాము చేసేది ఏమీ లేదని వారు తెలపడంతో తన కుమారుడు పంతం సందీప్ ను అధికారులతో వెళ్లి మిషన్తో తమ ఖర్చులతోని పెనుగుదురు కేఎంజి కెనాల్ పాతర్లగడ్డ కర్రవంతెన, గొర్రిపూడి, కరపలో వెంకటప్పయ్య మురికి కాలువలోని గుర్రపు డెక్కన్ పూడికతీతలను మిషన్తో చేస్తున్న పనులు పంతం సందీప్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే నానాజీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి మాచర్రావు, గౌరవ అధ్యక్షులు యాళ్ళ హరినాథ్, జనసేన గ్రామ అధ్యక్షులు గంట నానిబాబు, కరప మండల అధ్యక్షులు బందారు మురళి, సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్, కరప మండల ఉపాధ్యక్షులు అనుకుల రాంబాబు, కరప మండల కార్యదర్శి పప్పుల మల్లిబాబు, రెడ్డిపల్లి భాస్కర్, తుమ్మలపల్లి గోవిందు, యాళ్ళ వీర వెంకట సత్యనారాయణ, వీర మహిళలు తదితర జనసైనికులు రైతులు, డ్రైనేజీ ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## చెట్లు నాటిన పుంగనూరు జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పుంగనూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్, విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ & రూరల్ వాటర్ సప్లై శాఖా, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ డెవలప్మెంట్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పర్యావరణం అభివృద్ధిలో భాగంగా స్థానిక పుంగనూరు పట్టణంలో ఎం.డి.ఓ, పోలీసు స్టేషన్ ఆవరణం నందు జనసేన జిల్లా కార్యదర్శి పగడాల రమణ ఆధ్వర్యంలో అల్లనేరేడు చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఎమ్మార్వో శివయ్య, సి.ఐ రాఘవరెడ్డి, టీడీపి మండల అధ్యక్షుడు మాధవ్ రెడ్డి, సీవి రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శి పోలీసు గిరి, జనసేన రాయలసీమ జోనల్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, జనసేన పుంగనూరు టౌన్ అధ్యక్షులు నరేష్ రాయల్, టీడీపి సీనియర్ నాయకుడు ప్రసాద్ స్వామి, ఐటీ ఇంచార్జీ దేసాది వికాస్, ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, జనసేన సీనియర్ నాయకులు పాముల హరీ, జనసేన మండల ఉప అధ్యక్షుడు సుబ్బు, టీడీపి జనసేన నాయకులు మని, రామాబాబు, వెంకట రెడ్డి, అంబరీష్, విశ్వ, దాము, మంజు, లోకి, జయమ్మ, వెంకటేష్, సీన, రమేష్, మురళి, ఇమ్రాన్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్ట్ రైస్ కోకో



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, గొర్స గ్రామం నందు మురాలశెట్టి సునీల్ ప్రాజెక్ట్ రైస్ కోకో పేరుతో కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ కొబ్బరి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ మురాలశెట్టి సునీల్ ప్రాజెక్ట్ రైస్ కోకో పేరుతో కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం మంచి విషయం, దీనివల్ల పర్యావరణానికి మంచి జరుగుతుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల్లో ఒకటైనటువంటి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరి మొక్కలు నాటి పర్యావరణం రక్షించే కార్యక్రమంలో పాల్గొనడం చాలా మంచి విషయమని డాక్టర్ పిల్లా శ్రీధర్ అన్నారు.

## మర్రిపాడు మండల జనసేన ఆధ్వర్యంలో పదవీ బాధ్యత సంబరాలు



శతఘ్ని న్యూస్: మర్రిపాడు మండలం , మర్రిపాడు సెంటర్ లో జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి, తెలుగుదేశం సీనియర్ నాయకులు, పుల్లయ్య నాయుడు, తెలుగుదేశం యువనాయకులు ముప్పాళ్ళ వెంకట చౌదరి చేతుల మీదుగా కేక్ కట్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి అటవీ పర్యావరణ శాఖ మంత్రి సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి మర్రిపాడు మండల జనసేన పార్టీ, కూటమి నాయకులు, జనసైనికులు తరపున శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిద్దు మంచాల, రవీంద్ర పెనుమాది, నరసింహ శైలేంద్ర బిలిపాటి మధు పాపారాయుడు నాగార్జున బాబు విజయ్ సాయి హజరత్ చిన్నాజనసేన తెలుగుదేశం నాయకులు జడపల్లి అంజి హుస్సేన్ పాల్గొన్నారు.

## ధూళిపాళ్లలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం




శతఘ్ని న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, ధూళిపాళ్ల జనసేన పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు ఆదేశాల మేరకు ధూళిపాళ్ల జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ బుధవారం ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ధూళిపాళ్ల జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేసి మిఠాయిలు పంచుతూ బాణాసంచాలను కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే నియోజకవర్గంలో బొర్రా వెంకట అప్పారావు పడ్డ శ్రమకి ఫలితం దక్కిందని వారు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రూరల్ మండలం నాయకులు నాదెండ్ల నాగేశ్వరావు, జిల్లానాయకులు చిలక పూర్ణ, మండల నాయకులు అద్దేపల్లి రామారావు, షేక్ కాసిం, మట్టంసురేష్, షేక్ రఫీ, మట్టం మహేష్, అద్దేపల్లి మరలింగయ్య, భూపతి, పొన్నకోటి భద్రయ్య, మన్న గంట సత్యం, వెంకట్రావు జనసైనికులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 జూన్ 2024




## పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపిన అళహరి సుధాకర్



శతఘ్ని న్యూస్: విజయవాడ, బుధవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రితో పాటుగా, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ & రూరల్ వాటర్ సప్లై శాఖా, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ డెవలప్మెంట్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ మాట్లాడుతూ నేను నాతో పాటూ కావలి నియోజకవర్గ మండల అధ్యక్షులు, కావలి టౌన్ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు మరియు అభిమానులు ఎదురుచూస్తున్న రోజు ప్రతీ ఒక్కరి తరుపున పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పదవులు పొందడం వారికి గొప్ప కాదు, ఆ పదవులకే వన్నె మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టంగా నేను భావిస్తున్నాను. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజయవాడలో పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెండు ఫైళ్ళపై సంతకాలు చేశారు. మొదటి ఫైల్: ఉపాధి హామీ పథకాన్ని ఉద్యానవన సంబంధిత పనులకు అనుసంధానించి నిధులు మంజూరు చేశారు రెండవ ఫైల్: గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మాణానికి సంబంధించిన ఫైల్. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం ఇచ్చి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి జనసేన నాయకులు సంబంధిత ప్రభుత్వ ఉద్యోగులు వారిని అభినందించారు

## జనసేనాని కోసం ప్రత్యేక పూజలు



శతఘ్ని న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం విజయవాడలో పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద పూజ చేయించి, అలాగే పాదయాత్ర నాగరాజుకు ఎన్.డి.ఏ. కూటమి నాయకులు సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పాదయాత్ర నాగరాజుగా పేరు గాంచిన మదనపల్లికి చెందిన నాగరాజు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా తిరుమలకు మొక్కు తీర్చుకోవడానికి కాలినడకన బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్లో అరాచక ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అలాగే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే తిరుమలకు కాలినడకన వస్తానని ఆయన మొక్కు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిటిఎం ఆంజనేయ స్వామి దేవాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడనుండి తిరుమలకు కాలినడకన ఆయన బయలుదేరైనా సందర్భంగా ఆయనకు ఎన్.డి.ఏ కూటమి నాయకులు అభినందిస్తూ సంఘీభావాన్ని తెలియచేసారు. అదేవిధంగా కొంత దూరం ఆయనతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా జనసేన నా సేవకు నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు, రాయలసీమ రీజనల్ కో-ఆర్డినేటర్, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్, జనసేన సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్, రాష్ట్ర బీసీ కార్యనిర్వహక కార్యదర్శి గుత్తికొండ త్యాగరాజు, అన్నమయ్య జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఆయూబ్ బాషా, జనసేన నాయకులు చిన్న రెడ్డి, గురు, చింతామణి జనసేన ఆర్మీ ఉపాధ్యక్షుడు సాబుద్దిన్, వెంకటేష్, ప్రభాకర్, దయ్యాల సీనా, జీవరత్నం అలం వలి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ ని కలిసిన బోడపాటి శివదత్



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీఆర్ఏల సమస్యపై చర్చించేందుకు హెచ్ఆర్డీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ మంత్రి నారా లోకేష్ ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ బుధవారం మంగళగిరిలో కలవడం జరిగింది.

## హోమ్ మినిస్టర్ పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి వంగలపూడి అనిత



శతఘ్ని న్యూస్: విజయవాడ, ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. శ్రీమతి వంగలపూడి అనిత పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలోలో జనసేన పార్టీ స్టేట్ సెక్రటరీ బోడపాటి శివదత్ పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు కిట్స్ పంపిణీ

శతఘ్ని న్యూస్: నూజివీడు, రమణక్కపేట హైస్కూలులో బుధవారం విద్యార్థులకు బుక్స్, కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్కూల్ హెడ్ మాస్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ దుర్గ భవాని, జనసేన నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు, గ్రామ టీడీపీ నాయకులు రంగు బుజ్జి, గ్రామ సర్పంచ్ రంగు ధనలక్ష్మి, గ్రామ పెద్దలు గోళ్ళ గురునాధం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పాశం నాగబాబు మాట్లాడుతూ ప్రభుత్వంలో విద్య విధానాన్ని కొత్త మార్పులతో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అలానే స్కూల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.




## శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

శతఘ్ని న్యూస్: కదిరి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కదిరి జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో నవ నారసింహ స్వామి స్వామి వారి పుణ్యక్షేత్రాలలో ప్రహ్లాద సమేత శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆశీస్సులు కలగాలని ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజ నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా భైరవ ప్రసాద్ మాట్లాడుతూ "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఆయన ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా తెలుగు దేశం, భారతీయ జనతా పార్టీ, జన సేన పార్టీలు ఉమ్మడిగా ఈ నియంత పాలనకు స్వస్తి పలుకుతూ జనసేన-టిడిపి-బిజెపి కూటమి అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ 164 స్థానాల్లో గెలుపును అందించారు. వీరి నమ్మకాన్ని విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు, కదిరి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ కుటాల, ఐటి వింగ్ కో-ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు వానిల్లి అంజిబాబు, గుంతా ప్రతాప్, కార్యదర్శులు ఈటి లోకేష్, నందిశెట్టి బాబు, అక్బర్, రాజ, అరవింద్, రఘు, వంశి, మధు, అంజి, అశోక్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 జూన్ 2024




## విద్యార్థులను సత్కరించిన జ్యోతుల శ్రీనివాసు



శతఘ్ని న్యూస్: పిఠాపురం, 2023-2024 విద్యాసంవత్సరంలో పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు బుధవారం ఉదయం దుర్గాడ జిల్లా పరిషత్ ఉన్నత హైస్కూల్లో ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, గ్రామపెద్దల సమక్షంలో సన్మానించారు. ముందుగా హైస్కూల్ ప్రాంగణంలో గల సరస్వతీదేవి, స్వామి వివేనంద విగ్రహాలకు పూలమాలలు వేసి, సన్మానసభకు జిల్లాపరిషత్ హైస్కూల్ చెర్మన్ కందా శ్రీనివాసు అధ్యక్షతన, గ్రామ ఉపసర్పంచి పంపన సూర్యచంద్రరావు ముఖ్యాతిధిగా, విశిష్టాతిధిగా జ్యోతుల శ్రీనివాసు, జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయరాలు శ్రీమతి రాజ్యలక్ష్మి, కొటికలపూడి సూర్యనారాయణ మాష్టారు తదితరులు వేదికపై ఆసీనులై జ్యోతుల శ్రీనివాసు ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలో స్కూల్ ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల మార్కులు సాధించిన దేశినీడి శ్రీహర్ష(580), నాగనీడి ఇందు(575), ఇంటి శివచక్రహరి(574)వారికి పూలబొకె ఇచ్చి శాలువతో సత్కరించి, మెమొంటో అందించి తగు నగదు అందజేశారు. విభిన్నప్రతిభవంతులు{వికలాంగ విద్యార్థులు, వీరికి ఎస్.ఎస్.సి పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు 1.కొయ్యా దివ్యవీరలక్ష్మి, 2.విప్పర్తివిమల లకు కూడా పూలబొకె ఇచ్చి శాలువతో సత్కరించి, మెమొంటో అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రతి విద్యార్థినివిద్యార్థులు కూడా పట్టుదలతో చదివి ఎక్కువ మార్కులు సాధించి రేపు రాబోయే రోజుల్లో మనదేశానికి, చదివిన స్కూల్ కి, జన్మించిన స్వగ్రామానికి తగు సహాయసకారాల అందించాలని కోరారు. అనంతరం హైస్కూల్ నందు గల నూతన తరగతి గదులను జ్యోతుల శ్రీనివాసు, పంపన సూర్యచంద్రరావు, కందా శ్రీనివాసు ఇతర గ్రామపెద్దల చేతులపై ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జనసేన సీనియర్ నాయకులు, నాయకులు, జనసైనికులు, గ్రామస్థులు, హైస్కూల్ సిబ్బంది వి రమేష్, కె.సుబ్రహ్మణ్యం, పి.ఎం.ఎస్ రాజా కుమార్, ఎస్.ఎం.టి పి.యస్. పద్మావతి, జి.శ్రీనివాసరావు, ఎన్. శ్రీనివాస్, ఎస్.ఎం.టి కె.సుశీల, ఎస్.ఎం.టి ఈ.నిర్మల, కె.సంపత్ కుమార్, పివివి రామ్మోహనరావు, కె.సూర్యనారాయణ, ఏ ప్రభాకరరావు, ఎస్.ఎం.టి ఎల్.నాగమణి, ఎస్.ఎం.టి జయశ్రీ, ఎస్.ఎం.టి పద్మావతి, ఎస్.ఎం.టి జగదీష్ బాబు, పద్మకుమారి, ఉమాదేవి, ఆనంద కుమార్, పిడి సోమన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతో పని చేయించుకోవడం ప్రజల హక్కు: డా.రవి కుమార్ మిడతాన



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ నాయకులు డా.రవి కుమార్ మిడతాన బుధవ్వరం గంట్యాడ మండలంలో పలు గ్రామాల్లో వేలగడ, తాటిపూడి, పాలెం పర్యటించి, ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని, ప్రజలతో మాట్లాడి గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పన విషయంలో ప్రాధాన్యం ఇస్తామని రోడ్లు, తాగునీరు, డ్రెయిన్ వీధిలైట్లు ఏర్పాటుకు చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఉపముఖ్యమంత్రితో పాటు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ & రూరల్ వాటర్ సప్లై శాఖా, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ డెవలప్మెంట్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంట్యాడ మండల నాయకులు రాంబాబు, బాలాజీ, పైడిరాజు అప్పన్న దొర కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేయండి: జనసేన-టిడిపి నేతలు



శతఘ్ని న్యూస్: రేపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్ ని రేపల్లెలోని వారి స్వగృహంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం హరిబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిసిన ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు. గత రెండు పర్యాయాలు రేపల్లెలో ఏన్నో మంచి కార్యక్రమాలను తన హయాంలో ప్రజలకు అందించిన ధీశాలి అనగాని సత్య ప్రసాద్ అని ఇరువురు తెలిపారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన సుపరిపాలన సాగించాలని వారు అన్నారు. నకిలీ స్టాంపులు, నకిలిరిజిస్ట్రేషన్, నకిలీ పాస్ బుక్స్ కి తావులేకుండా ప్రజలను చైతన్యవంతులను చేయడానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని మీహయాంలో రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేయాలని మార్కండేయ బాబు, హరిబాబు ఇరువురు తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, గుంటూరు జిల్లా కార్యదర్శి మత్తి భాస్కరరావు, గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకారాజు, పట్టణ కార్యదర్శి కలగంటి త్రిపుర కుమార్, 6వ డివిజన్ అధ్యక్షులు దళవాయి భార్గవ్ కుమార్, చెరుకుపల్లి మండల అధ్యక్షులు గోపరాజు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్రమ్ కార్డు నమోదు ప్రారంభం

శతఘ్ని న్యూస్: వైజాగ్, చలనచిత్ర పరిశ్రమ కార్మికులు అందరికీ కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు పోందుకోవడానికి ఏర్పాటు చేసిన విధానం ఈశ్రమ్ కార్డు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈశ్రమ్ కార్డు నమోదు కార్యక్రమం బుధవారం ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీ నందు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు తోరం రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్రమ్ కార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే సహాయం నేరుగా పోందుకునెందుకు అవకాశం కలదని, ఈశ్రమ్ కార్డు ఉంటేనే హెల్త్ కార్డులు పోందుకునే అవకాశం కలదని చలనచిత్ర పరిశ్రమ కార్మికులు అందరూ ఈశ్రమ్ కార్డు నమోదు చేసుకోవాలన్నారు ఎపిమా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు బయ్యా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖపట్నంలో ఉన్న చలనచిత్ర పరిశ్రమ కార్మికులు అందరూ ఈశ్రమ్ నమోదు చేసుకుని, హెల్త్ కార్డులు పోందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిమా అధ్యక్షులు డాక్టర్ ముత్తుకూరు నరసింహులు, కోశాధికారి పూల శ్రీను, కార్యదర్శి శ్రీమతి జి.విజయరమణి, కమిటీ సభ్యులు శ్రీమతి యర్రంశెట్టి దుర్గా భవాని, షేక్ చాన్ బాషా, ధామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 జూన్ 2024







## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపిన నేమూరి శంకర్ గౌడ్

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో పాటూ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేనానికి శుభాకాంక్షలు తెలిపిన జనసేన జానీ

శతఘ్ని న్యూస్: పాలకొండ, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పాలకొండ నియోజకవర్గ జనసేన జానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రితో పాటు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ & రూరల్ వాటర్ సప్లై శాఖా, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ డెవలప్మెంట్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు.



## డెయిరీ పార్లర్ ప్రారంభించిన పంతం సందీప్



శతఘ్ని న్యూస్: కాకినాడ జీపీటి రోడ్, శారద దేవి గుడి ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన రాజేష్ హెరిటేజ్ డెయిరీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ పాల్గొని డెయిరీ పార్లర్ ను ప్రారంభించడం జరిగింది.

## విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరును పునరుద్ధరణ చేయ్యడం హర్షనీయం



శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామం, విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరును ప్రభుత్వం పునరుద్ధరణ చేయ్యడంపై జనసేన నాయకులు యెరుబండి చిన్ని హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు జనసేన చిన్ని మాట్లాడుతూ విదేశీ విద్యా విధానానికి గత ప్రభుత్వం అంబేడ్కర్ పేరును తొలగించడం దురదృష్టకరమన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరును పునరుద్ధరణ చేసి అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధిగా మరలా పునరుద్ధరణ చేయ్యడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఎస్సీ సంక్షేమ పథకాలను, ఎస్సీ కార్పొరేషన్ నిధులను, సబ్ ప్లాన్ నిధులను కొత్తగా ఏర్పడిన ఎన్.డి.ఏ కూటమి పునరుద్ధరణ చేసి ఎస్సీల పురోగతికి కృషి చేయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి జనసేన నాయకులు చిన్ని విజ్ఞప్తి చేసారు. గత ప్రభుత్వం దళితులకు నిర్వీర్యం చేసిన రాజ్యాంగ బద్ధమైన హక్కులను, రాయితీలను, అవకాశాలను, నిధులను ఎన్.డి.ఏ కూటమి పునరుద్ధరణ చేస్తుందని జనసేన నాయకులు చిన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదరాడ జనసేన గ్రామశాఖ బొంతు సుధాకర్, నక్క రామారావు, ఉప గ్రామశాఖ చుట్టుగుళ్ళ బుజ్జి, మూసుకుడి హేమంత్ కుమార్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం గణపతి సెంటర్లో సంబరాలు

శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గణపతి సెంటర్లో జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా మరియు తనకు కేటాయించిన మంత్రి పదవీ బాధ్యతలు స్వీకారం చేస్తున్న సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు పేల్చి ఆనందం వ్యక్తపరచడం జరిగింది. కొయ్యలగూడెం జనసేన పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి పాల్గొని కేక్ కట్ చేశారు. రెండు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ చోడి పిండి సుబ్రహ్మణ్యం, టిడిపి పట్టణ అధ్యక్షులు జేష్ట రామకృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు బొమ్మ బాబు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సతీష్ కుమార్, కొయ్యలగూడెం పట్టణ జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ చెప్పుల మధుబాబు, మండల కార్యదర్శి గోలిశెట్టి శ్రీనివాస్, మేడిన కన్నయ్య, చవ్వ రాము, సంకు మధుబాబు, నక్క బాబి, చిన్నం గంగాధర్, కొడపాక పాండురంగ శ్రీనివాస్, మందపాటి రామకృష్ణ, పరిందల నాని విజయ్, నక్క రాము, కూచిమంచి శ్రీను, పరిందల సాయి, గణేష్ శివాల, సాయి మరియు జనసేన పార్టీ నాయకులు జనసైనికులకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసారు.



## షీ సంస్థ బ్యానర్ ఆవిష్కరణ




శతఘ్ని న్యూస్: పీలేరు, బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని షీ సంస్థ బ్యానర్ను ఆవిష్కరించడం జరిగింది అని సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్.లక్ష్మి మరియు షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్.రాయల సుధాకర్ రాయలు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వి.యెస్.ఎన్. విద్యా సంస్థల నుండి వడ్లమూడి మాధవి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ పి.చంద్రశేఖర్ సివిల్ సర్జన్ ఈశ్వర సురేంద్ర, డాక్టర్ నాగవేణి తదితరులు పాల్గొన్నారు. ఈనెల 21 శుక్రవారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరగనున్న పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని షీ సంస్థ గత 20 సంవత్సరాలుగా యోగా విభాగంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ముఖ్యంగా జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో భాగంగా పీలేరులో గత తొమ్మిది సంవత్సరముల నుండి కాక ఈ సంవత్సరం కూడా పట్టణ నడి బొడ్డులో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరుగుతున్న యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని సంస్థ నిర్వాహకులు తెలియజేశారు. ముందుగా యోగ డే ప్రోటోకాల్ ను 45 నిమిషాలు నిర్వహించి తర్వాత విద్యార్థిని విద్యార్థులు మరియు ఆసక్తి గల పెద్దలచే యోగా డెమో కార్యక్రమాలు, సర్టిఫికెట్లు మెమెంటోల ప్రధానం జరుగుతుందని యోగాపై ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 20 జూన్ 2024





## డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు



శతఘ్ని న్యూస్: చీపురుపల్లి, అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని రెండవ బ్లాకులో బుధవారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా హాజరై జనసేన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, జనసేన పార్టీ ఇన్చార్జి విసినిగిరి శ్రీనివాసరావు మెరకముడిదాం మండల పార్టీ అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు, గుర్ల మండల పార్టీ అధ్యక్షుడు యడ్ల సంతోష్ తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ, బిజేపీ కూటమి నాయకులు, జన సైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు – ఉన్నమట్ల ప్రేమ్ కుమార్



శతఘ్ని న్యూస్: పాలకొల్లు నియోజకవర్గం కొంతేరులో డా.అంబేద్కర్ విగ్రహానికి జనసేన జిల్లా నాయకుడు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ తన అనుచరులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ విదేశి విద్యా పధకాన్ని నిర్వీర్యం చేయడమే కాక మహానుభావుడు డా.అంబేద్కర్ పేరు పీకేసి తన పేరు పెట్టుకుని జగన్ విద్యా దీవెన అని పెట్టుకున్నాడు దానికి నిరసనగా జనసేన తరపున పోరాటం చేసామని, అలాగే జనసేన కూటమి ప్రభుత్వం రాగానే జగన్ పేరు తీసేసి తిరిగి అంబేద్కర్ పేరు పెట్టాలని నేరుగా పవన్ కళ్యాణ్ కి లెటర్ ఇచ్చానని, దానికి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ కచ్చితంగా తిరిగి అంబేద్కర్ పేరు పెట్టే బాధ్యత ఆయన తీసుకుంటానని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ మాటను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి అంబేద్కర్ పేరును పునరుద్ధరించడం చాలా సంతోషం కలిగిస్తుందని, ఈ విషయంలో చొరవ తీసుకున్న మినిస్టర్ రామానాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కనపాల దాసు, బత్తుల జీవరత్నం, ఉన్నమట్ల కిషోర్, పెదపాటి నానీ, కోటి విన్నుబాబు, మడికి కళ్యాణ్, ఉన్నమట్ల విజయ్ రాజ్, గొల్లమందుల రత్నరాజు, కుంచనపల్లి హర్ష వర్ధన్, ఉన్నమట్ల విజయ్ రాజ్, పెదపాటి కళ్యాణ్, వేడంగి వసంత్ కుమార్, పాలపర్తి చిట్టిరాజు, వేడంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలిసిన డా.హరిప్రసాద్



శతఘ్ని న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మరియు పిఎసి సభ్యులు డా.పసుపులేటి హరి ప్రసాద్ బుధవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా కలిసిన డా.పసుపులేటి హరిప్రసాద్ శాలువాతో సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జ్ఞాపికను, ప్రసాదాలు అందజేసారు.

## ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిని కలసిన జిల్లా శిష్టకరణం [పట్నాయక్స్] సంఘ నాయకులు



శతఘ్ని న్యూస్: విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి గజపతి రాజుని బుధవారం ఉదయం జిల్లా శిష్ఠ కరణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, ఎమ్మెల్యే పిలుపునిచ్చిన మేరకు పేద పిల్లల కోసం నోట్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం విజయనగరం జిల్లా శిష్ఠకరణ సంఘం అధ్యక్షులు ఎంపీ గౌరీశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ, జిల్లా సంఘం సభ్యులు మరియు కుల సంఘ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే పంతం నానాజీ సతీమణి శ్రీమతి పంతం అరుణ చేతుల మీదుగా గోశాలకు పచ్చగడ్డి



శతఘ్ని న్యూస్: కాకినాడ రమణయ్యపేట 1 వ డివిజన్ లో గల జంతు హింస నివారణ సంగమ్ ఆధ్వర్యంలో నిర్వహించే గోశాలలోని గోవులకి రేపూరు, చీడిగా జనసేన నాయకులు బూరయ్య, ఆదినారాయణ, పెద్దకాపు, నరసింహారావు తదితరులు ఏర్పాటు చేసిన ఒక ట్రాక్టర్ పచ్చ గడ్డిని కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పంతం నానాజీ సతీమణి శ్రీమతి పంతం అరుణ చేతుల మీదుగా గోశాలలోని గోవులకి అందించడం జరిగింది.

## ఎంపి ఉదయ్ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలసిన గరికపాటి వెంకట్



శతఘ్ని న్యూస్: దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ కాకినాడ ఎంపిగా విజయం సాధించిన తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్(టీ టైమ్ ఉదయ్)ని మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. ఉదయ్ శ్రీనివాస్ విజయం కోసం ఎన్నికల సమయంలో తనికి అండగా నిలిచి గరికపాటి వెంకట్ ప్రముఖపాత్ర వహించడం జరిగింది. అలాగే వెంకట్ ఉదయ్ శ్రీనివాస్ ని క్యాంపైన్ లో భాగంగా దర్శి నియోజకవర్గానికి రావాలని కోరగా, తన మిత్రుడు మాట కోసం త్వరలో వస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపిన చీపురుపల్లి జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి, బుధవారం డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపడుతున్న జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కి చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ మెరకముడిదాం మండల అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు, కోట్ల సందీప్, ఐటీ కో-ఆర్డినేటర్ అగురు వినోద్ కుమార్ జనసేన నాయకులు జనసైనికులు మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు తాడ్డి చందు, తాడ్డి శ్రీధర్ రామునాయుడు కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మెరకముడిదాం జనసేన నాయకులు రాగోలు రామకృష్ణ, లెంక జగదీష్, పల్లి కుమార్, దనుంజయ పంటల సత్యనారాయణ కిరణ్ సంతోష్ సురేష్ రాచగుమడాం జనసైనికులు ఎన్.డి.ఏ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో కలిసి పనిచేస్తామని వివరించడం జరిగింది.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 జూన్ 2024




## నీతివంతమైన పాలన అందించేందుకు పవన్ రాజకీయాల్లోకి... !



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, నీతివంతమైన పాలన అందించేందుకు పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారని జనసేన సీనియర్ నాయకులు అడబాల నారాయణమూర్తి అన్నారు. జనసేన వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం సాయంత్రం తాడేపల్లిగూడెం జనసేన పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించడం ఒక సుదినమని పేర్కొన్నారు. గత పాలకులు స్వప్రయోజనాలనే చూసుకున్నారన్నారు. రైతు సంక్షేమానికి, సైనికుల సంక్షేమం కృషిచేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. అలాగే నియోజకవర్గంలో బొలిశెట్టి శ్రీనివాస్ పేదల అభిమానాన్ని చూడమని 63 వేల మెజారిటీ సాధించారన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. జనసేన పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో అడుగు పెట్టడం శుభ పరిణామం అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి పవన్ రాజకీయాల్లోకి వచ్చారని కొనియాడారు. ఆయన పాటలోనే ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గెలుపొందిన వెంటనే అధికారులతో సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తున్నారన్నారు. ఆయన గెలుపొందడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి బొలిశెట్టి శ్రీనివాస్ అని పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ చంద్రబాబు బొలిశెట్టి శ్రీనివాస్ పనిచేస్తారన్నారు. అడపా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రానికి నేటి సువర్ణ అధ్యాయం ప్రారంభం కాబోతుందన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి శాఖలను తీసుకోవడం ద్వారా వారికి న్యాయం జరుగుతుందన్నారు. పేదలను రైతులను తన సొంత సొమ్ముతో అన్ని విధాలుగా ఆదుకున్న పవన్ కళ్యాణ్ పట్టాభిషేకం అందించిన రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. జనసేన తాడేపల్లిగూడెం నియోజకవర్గ అధికార ప్రతినిధి సజ్జా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎంతో ఓర్పుతో పవన్ కళ్యాణ్ పార్టీని నడిపిన విధానం రాష్ట్ర, దేశ నాయకులకు స్ఫూర్తిదాయకమన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తనపల్లి కాశీ, పుల్లా బాబి, సజ్జ సుబ్బు, అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి, కేశవభట్ల విజయ్, రామశెట్టి సురేష్, చేపల రమేష్, పైబోయిన వెంకటరామయ్య, బయనపాలేపు ముఖేష్, నేదూరి స్వామి నాయుడు, అడబాల మురళి, వెజ్జు రత్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో జనసేన సంబరాలు




శతఘ్ని న్యూస్: అమలాపురం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గడియారస్థంభం సెంటర్లో కేక్ కట్ చేసి, పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేస్తున్న జనసేన నాయకులు రఘుబాబు, లింగోలు పండు, ఆకులు బుజ్జి, ఉమామహేశ్వరావు, పిండి రాజా, కొప్పుల మానస జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జనసేనానికి శుభాకాంక్షలు తెలిపిన చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: విజయవాడ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం ఛైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఘనంగా తెలుగుదేశం మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: అమలాపురం, తెలుగుదేశం మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపునాడు మండల అధ్యక్షులు మద్దింశెట్టి సుబ్బరాజు, జనసేన సీనియర్ నాయకులు సలాది నాగరాజు, మంచెం బాలకృష్ణ, నాగిరెడ్డి వీరన్న ఎరుబండి భద్ర, గనిశెట్టి రాము, కిషోర్, మద్దింశెట్టి చిట్టి, నాగిరెడ్డి వీర్రాజు, చీకట్ల ఏసు, పైబోడి వీరేంద్ర, మెండ సతీష్, సలాది అరవింద్, సలాది బాబి, అంబటి చిన్న మరియు అధిక సంఖ్యలో జనసేన-తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే ఆరణిలకు శుభాకాంక్షలు తెలిపిన గరికపాటి



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ మినిస్టర్ పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీమతి వంగలపూడి అనితని మరియు తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుని దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## రక్తదాన శిబిరానికి, మంచి ప్రతిస్పందన లభించింది- పిసిని చంద్రమోహన్, గర్భాన సత్తిబాబు






శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గం, ఉంగరాడ మెట్టలో కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పదవి స్వీకరణ బాధ్యతల సందర్భంగా, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ వారడ కిషోర్, గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొగిరి సురేష్ బాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షఉపాధ్యక్షులు పిసిని చంద్రమోహన్, గర్భాన సత్తిబాబు మీడియాతో మాట్లాడుతూ తలస్సేమియా ఉన్న పిల్లలు సరైన సమయానికి రక్తం అందక హాస్పిటల్స్ లో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొంతమేరకైనా వారికి చేయూత ఇవ్వాలనే ఆలోచనతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో, మరియు జిల్లా కార్యవర్గం, నియోజకవర్గాల సమన్వయకర్తలు, నియోజకవర్గ నాయకులు మండలాల అధ్యక్షులు, జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 జూన్ 2024





## అధినేతకు అభినందనలు తెలిపిన అమ్మిశెట్టి



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ ని బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## వ్యవసాయ రంగానికి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించడం శుభపరిణామం: అంకె ఈశ్వరయ్య



శతఘ్ని న్యూస్: అనంతపురం, కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి & గ్రామీణ నీటి సరఫరా, అటవీ–పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ మంత్రివర్యులుగా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ భాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉపాధి హామీ పథకాన్ని ఉద్యానవన సంబంధిత పనులకు అనుసంధానించి నిధులు మంజూరు చేసి, 2019లో ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య అనంతపురం జిల్లా ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇళ్ళ స్థలాల సమస్యలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వూరు ఫేజ్ 2లో ఇళ్ళ స్థలాల సమస్యలపై ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావుతో జనసేన నాయకులు కొప్పాక విజయ్ కుమార్, పెరుగు శివ తదితరులు అధికారులు ఇచ్చిన ఫేజ్ 2 లేఔత్ పేపర్లు పరిశీలించడం జరిగింది.

## మంత్రి నిమ్మలను కలిసిన టిడిపి నేత మెట్ల



శతఘ్ని న్యూస్: పాలకొల్లు నియోజకవర్గ శాసన సభ్యులు ఎన్ డి ఏ కూటమి తెలుగుదేశం పార్టీ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడును పాలకొల్లు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, శ్రీను గంధం తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రి సుభాష్ ను కలిసిన జిల్లా అధికారులు





శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,, రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి తొలిసారిగా శాసనసభ్యులుగా ఎన్నికై మరియు రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ & వైద్య భీమా సేవల శాఖ మంత్రిగా నియమితులైన వాసంశెట్టి సుభాష్ ను బుధవారం ఉదయం అమలాపురంలోని ఆయన నివాసంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కలసి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడిగా ఆయన 2024లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో రామచంద్రపురం నియోజకవర్గం నుండి తొలిసారి శాసనసభ్యులుగా అసెంబ్లీకి ఎన్నికయ్యారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో వాసంశెట్టి సుభాష్ కార్మిక, కర్మాగార, బాయిలర్స్ & వైద్య భీమా సేవల శాఖ మంత్రిగా నియమింపబడ్డారన్నారు. వాసంశెట్టి సుభాష్ రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుండి వచ్చిన వ్యక్తని ఆయన ఎస్ ఏ.ఫ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి గుర్తింపును పొందారన్నారు. వాసంశెట్టి సుభాష్ తొలిసారి రామచంద్రపురం ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికై జూన్ 12 న కార్మిక, కర్మాగార, బాయిలర్స్ & వైద్య భీమా సేవ శాఖల మంత్రిగా భాధ్యతలు చేపట్టారన్నారు. మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ పరిశ్రమల్లో ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యలపై తగు పరిష్కారం చూపి కార్మికులకు అండగా నిలుస్తానన్నారు. కార్మిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అదేవిధంగా కార్మిక సంక్షేమానికి అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ శ్రీధర్ కూడా పాల్గొని నూతనంగా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వాసంశెట్టి సుభాష్ ని మర్యాదపూర్వకంగా పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుధ్య సమస్యలు వెంటనే పరిష్కరించాలి



శతఘ్ని న్యూస్: విజయవాడ, బుధవారం 18వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు వేముల వెంకటేష్ డివిజన్లో పర్యటించి పారిశుధ్య సమస్యలు గుర్తించి అధికారులతో వెంటనే పరిష్కరించవలసిందిగా తెలియజేసారు.

## ప్రజాస్వామ్యానికి జీవం పోసిన పవన్ కళ్యాణ్ సంతకం

శతఘ్ని న్యూస్: గుంటూరు, గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్ని కునారిల్లిపోయి ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో చిక్కుకున్న తరుణంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రం ఊపిరిపీల్చుకుందని, నీతీ నిజాయితీ నిబద్ధత కలిగిన జనసేనాని ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతల స్వీకరణా సంతకంతో ప్రజాస్వామ్యం మరలా జీవం పోసుకుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బుధవారం సచివాలయంలో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గుంటూరు కలక్టరేట్ ఆవరణలో ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డగా తెలుగుతల్లి కన్నబిడ్డగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన పవన్ కళ్యాణ్ ని చూసి పులకించని తెలుగువాని హృదయం ఉండదన్నారు. సమాజం గురించి, దేశం గురించి, తెలుగుప్రజల గురించి ప్రతీక్షణం పరితపించే పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరికి గర్వకారణమని కొనియాడారు. కులమతప్రాంత విభేదాలతో, అవినీతి, అక్రమాలతో కలుషితమైన. నేటి రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీ పరులు రాష్ట్ర పగ్గాల్లో భాగస్వామ్యం అవ్వటం శుభపరిణామన్నారు. వ్యవస్థలో మార్పు తీసుకురావాలని రెండు దశాబ్దాలుగా పోరాడుతున్న పవన్ కళ్యాణ్ శ్రమ ఈ రోజుతో ఫలించిందన్నారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలంటూ కోరుకున్న కోట్లాది హృదయాల ఆశ నెరవేరడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమయం కోసం కొన్ని కోట్ల కళ్ళు ఎదురుచూసాయని, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ సంతకం చేస్తున్న దృశ్యాలను చూసినప్పుడు కళ్ళు చెమర్చని వారు లేరంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. అణగారిన వారికి ఆశాజ్యోతిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నాడంటూ పేర్కొన్నారు. పారదర్శక పాలనకు, జవాబుదారీ పాలనకు పవన్ కళ్యాణ్ స్ఫూర్తి దాయకంగా నిలుస్తారన్నారు. పెద్దన్నగా మోదీ, విజనరీ చంద్రబాబు నాయుడు, ప్రజా వారియర్ పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో రామరాజ్య సుపరిపాలనను చూడబోతున్నామని ఆళ్ళ హరి అన్నారు. కూటమి నేతలు సయ్యద్ షర్ఫుద్దీన్, బండారు రవీంద్ర, గడ్డం రోశయ్య, సయ్యద్ చాంద్, బాలకృష్ణ, యస్ యమ్ సుభాని, నంది సరస్వతి, జూపూడి భవాని, వినయ్, మిద్దె నాగరాజు, రషీద్, చింతకాయల సాయి, కోలా మల్లి, గుర్రాల ఉమ, రఫీ, ఇల్లా చిరు, బాలు, మారాసు నాని, తేజ, బత్తిని శ్రీను, ఉప్పుతల రాజు, సుభాని, సాయి పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 జూన్ 2024





## పవన్ కళ్యాణ్ మాట - రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట








SRI TV

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం